## కవిత ముందస్తు ఆలోచన మేరకే బీసీ బిల్లులు: ఆర్జేసి కృష్ణ



5

కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
గురువారం 20 మార్చి 2025
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

## కేసీఆర్ పదేండ్ల పాలనలో

# మెడికల్ హబ్‌గా తెలంగాణ

- వైద్యారోగ్యంపై రాజ్యసభలో అకట్టుకున్న ఎంపీ వద్దిరాజు ప్రసంగం
- ప్రజావైద్యానికి అధికంగా ఖర్చు చేస్తున్న ఆసియా దేశాల్లోనూ భారత్ వెనుకంజ
- లెక్కలతో సహా పార్లమెంటు ముందుంచిన బీఆర్ఎస్ ఎంపీ




**ఢిల్లీ బ్యూరో, కెరటం న్యూస్**

పార్లమెంటు సమావేశాల్లో టీఆర్ఎస్ పార్లమెంటరీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ వద్దిరాజు రవిచంద్ర తనదైన శైలిలో వివిధ అంశాలపై కీలకమైన విషయాలను గుర్తు చేస్తూ దేశంలో ప్రస్తుతం ప్రజలకు ఏది అవసరమో ఆయా అంశాలను ప్రధానంగా ప్రస్తావిస్తూ తన గళంతో ఆకట్టుకునే ప్రసంగం చేస్తూ తోటి ఎంపీలకు మార్గదర్శిలా ప్రసంగిస్తున్నారు. ప్రధానంగా రెండు రోజుల క్రితం తెలంగాణ రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం పెండింగ్లో ఉంచిన వివిధ రైల్వే ప్రాజెక్టులపై సవివరంగా సభకు వివరించిన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర తాజాగా భారత దేశంలో ప్రజారోగ్యానికి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కేటాయింపులను లెక్కలతో సహా తూర్పార పట్టారు. బడ్జెట్ కేటాయింపుల్లో జిడిపిలో కేటాయిస్తున్న శాతాన్ని వివిధ ప్రపంచ దేశాలు వైద్యారోగ్యానికి చేస్తున్న కేటాయింపులను లెక్కలు వేసి సభ ముందు ఉంచారు. అనర్గళంగా ప్రభుత్వం చేస్తున్న అనాలోచిత విధానాలను ఎండగట్టిన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర సమగ్ర ప్రసంగం అంశాలు ఇలా ఉన్నాయి. వైద్యారోగ్యం, కుటుంబ సంరక్షణ భారతీయులందరి జీవితాలకు సంబంధించిన అతి ముఖ్యమైన అంశమని, ఆరోగ్య సంరక్షణకు పెట్టే ఖర్చు, ఇది మన ప్రజలు, మన సమిష్టి భవిష్యత్తుకు పెట్టుబడి అని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అన్నారు. రాజ్యసభలో బుధవారం వైద్యారోగ్య, కుటుంబ సంరక్షణ బడ్జెట్ పై జరిగిన చర్చలో మిగతా 2లో..

## ఇది 40శాతం కమిషన్ల కాంగ్రెస్ బడ్జెట్

- ఆరు గారంటీలకు మంగళం...
- అరచేతిలో వైకుంఠం...
- రాష్ట్ర వార్షిక బడ్జెట్ పై బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తాతా మధు ఎద్దేవా

3



## రాష్ట్ర బడ్జెట్ ఉగాది పచ్చడిగా ఉంది



- గొప్పలకు పోకుండా ఉన్నంతలో బడ్జెట్ పెట్టారు
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు

4

## మల్లు స్వరాజ్యం జీవితం అందరికీ ఆదర్శనీయం

- మల్లు స్వరాజ్యం స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు
- మల్లు స్వరాజ్యం 3వ వర్ధంతి సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా

5



## సునీతా విలియమ్స్‌కు ఎంపీ వద్దిరాజు శుభాకాంక్షలు



**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర 9 నెలల తర్వాత భూమిపై క్షేమంగా అడుగుపెట్టిన ఆస్ట్రోనాట్ (వ్యోమగామి) సునీతా విలియమ్స్ కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.నాసా వ్యోమగామి సునీతా విలియమ్స్ అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రా నికి (ISS)నిర్వహించిన సాహస యాత్రకు విల్మోర్ తో కలిసి గత సంవత్సరం జూన్ 5వతేదీన వెళ్లి 9 రోజులలో తిరిగి రావలసి ఉండగా బోయింగ్ స్టార్ లైనర్ వ్యోమనౌకలో వరుసగా తలెత్తిన సాంకేతిక సమస్యల కారణంగా 9 నెలలు పెట్టిందన్నారు.ఈ సాహస యాత్రికురాలి (వ్యోమగామి) తండ్రి గుజరాత్ రాష్ట్రానికి చెందిన వారు కావడం భారతీయులందరికి గర్వ కారణం అని ఒక ప్రకటనలో ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.విల్మోర్,ఇతర వ్యోమగా ములతో కలిసి సునీతా విలియమ్స్ క్షేమంగా, సురక్షితంగా భూమిపైన అడుగు పెట్టడం పట్ల ఎంపీ వద్దిరాజు హర్షం ప్రకటించారు.ఆమె ఆయురారోగ్యాలతో నిండా నూరేళ్లు జీవించాలని ఎంపీ రవిచంద్ర భగవంతున్ని ప్రార్థించారు.

## విద్యార్థులకు స్టడీ చైర్స్ పంపిణీ








**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

పాండురంగపురంలోని 2, 4 డివిజన్లలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో పదోతరగతి చదువుతున్న పిల్లలకు డాక్టర్ గొంగుర వెంకటేశ్వర్లు, లయిన్స్ క్లబ్ డా.బొల్లి శ్రీనివాస్ రావు వారి సహాయంతో స్టడీ చేర్స్ ను సుమారు 70 మంది పిల్లలకు అందజేసిన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు రాకేష్ దత్త. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ ప్రేమలత, స్టేట్ రాజేష్ శమైర్పేట్, డా.సాయి గౌతమ్, రంజిత్ పగిండ్ల, డివిజన్ యూత్ నాయకులు జక్కుల రాజేష్, వేముల శ్రావణ్, జిలకర సురేష్, బీసీ టౌన్ ప్రెసిడెంట్ గోనే శ్రీశ్రీ, వీరేష్ సంతోష్, రమేష్, హనిఫ్ పాషా, కొండల్ రావు, శేఖర్ యువత పాల్గొన్నారు.

# కేసీఆర్ పదేండ్ల పాలనలో మెడికల్ హబ్‌గా తెలంగాణ

(మొదటిపేజీ తరువాయి..)

ఆయన పాల్గొంటూ బడ్జెట్ కేటాయింపులు, సంఖ్యలు మాత్రమే విజయాన్ని నిర్వచించవని, ఈ నిధుల్ని ఆరోగ్య సంరక్షణ ఫలితాలలో నిజమైన మెరుగుదలగా భావించాలన్నారు. వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖకు రూ. 99,859 కోట్లు కేటాయించడాన్ని అభినందిస్తున్నారు. అయితే, ఇది ప్రపంచ ప్రమాణాల కంటే తక్కువగానే ఉందని, గతంలో పలు కమిటీల సిఫార్సుల కంటే కూడా తక్కువేనన్నారు. జాతీయ ఆరోగ్య ఖాతాల ప్రకారం 2021-22లో ఆరోగ్యంపై జీడీపీలో 1.8శాతం ఖర్చు చేయడం జరిగిందని, 2017 జాతీయ ఆరోగ్య విధానం ప్రకారం 2.5శాతం ఖర్చు పెట్టాలని సిఫార్సు చేయడం జరిగిందని ఎంపీ రవిచంద్ర గుర్తు చేశారు. ఈ విషయంలో మనం పలు దేశాల కంటే కూడా వెనుకబడి ఉన్నామని చెప్పారు. ప్రజల ఆరోగ్య సంరక్షణకు అమెరికా వంటి బాగా అభివృద్ధి చెందిన దేశాలు మాత్రమే పెద్ద ఎత్తున ఖర్చు చేయడం లేదని, ఆసియా దేశాలైన థాయలాండ్ 3.6శాతం, దక్షిణ కొరియాలు 5.4శాతంకూడా ఖర్చు చేస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ఇవి మన దేశం ఖర్చు చేస్తున్న దాని కంటే చాలా ఎక్కువ అని స్పష్టం చేశారు. ఈవిధంగా మనం ప్రజల ఆరోగ్యంపై చాలా తక్కువ పెట్టుబడి పెడుతుండడం విచారకరమని ఎంపీ వద్దిరాజు వ్యాఖ్యానించారు. 2027 నాటికి ఆరోగ్యంపై పెట్టే ఖర్చును జీడీపీలో కనీసం 2.5శాతానికి పెంచడానికి దశలవారీ విధానాన్ని రూపొందిం చాల్సిన అవసరం ఉందని ఆయన సలహానిచ్చా రు. సిబ్బంది కొరత కారణంగా దేశంలోని 22శాతం ఆరోగ్య ఉప కేంద్రాలు, 30శాతం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 36శాతం కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాలు పని చేయడం లేదన్న విషయాన్ని ఆయన ప్రభుత్వం దృష్టికి తెచ్చారు. ఈ ఏడాది 10,000, వచ్చే ఐదేళ్లలో 75,000 మెడికల్ సీట్లను జోడించడానికి ప్రభుత్వం తీసుకున్న చొరవను ఎంపీ రవిచంద్ర అభినందించారు. కానీ, మెడికల్ సీట్లు తక్కువగా ఉన్న రాష్ట్రాలలో ఇంకా పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన సలహా నిచ్చారు. గ్రామీణ ప్రాంతాలలో సేవలందించడానికి గాను డాక్టర్లకు, సిబ్బందికి ప్రోత్సాహకాలు అందించాలని, ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో 24/7 ప్రజలకు అవసరమైన వైద్య సేవలందేలా చర్యలు తీసుకోవలసిందిగా ఎంపీ రవిచంద్ర ప్రభుత్వానికి పలు సూచనలు చేశారు. సీనియర్ సిటిజన్స్ కోసంచేపట్టిన "ఆయుష్మాన్ భారత్" కవరేజీని ఓపీడీ సంరక్షణ, దీర్ఘకాలిక వ్యాధుల నిర్వహణ,మానసిక ఆరోగ్య



సేవల వరకు విస్తరించాలని కోరారు. ఆరోగ్య సంరక్షణ కు సగటు మనిషి తన సంపాదనలో 50 శాతం ఖర్చు చేయాల్సి రావడమనేది అత్యంత ముఖ్యమైన సమస్యల్లో ఒకటని ఎంపీ వద్దిరాజు అన్నారు. ఇది అమరికాలో 17శాతం, దక్షిణ కొరియాలో 20శాతం మాత్రమేనని, లక్షలాది మంది భారతీయులకు అత్యవసర వైద్య సేవలు కావలసి వస్తే ఆర్థికంగా తలకు మించిన భారమవుతుందని ఎంపీ రవిచంద్ర ఆవేదన వెలిబుచ్చారు. మన దేశంలో బీమా కవరేజ్ చాలా తక్కువగా ఉందని, 30శాతం మందికి కవరేజ్ అసలే లేకపోవడం విచారకరమన్నారు. పరిశోధనల కోసం ఆరోగ్య శాఖకు రూ. 3,901 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని,గతేడాదితో పోలిస్తే 15శాతం పెరగడం ఒక సానుకూల అంశమన్నారు. అయితే, పరిశోధనల కోసం తమ జీడీపీలో అమెరికా 0.65శాతం, ఇంగ్లాండ్ 0.44శాతం లతో పోల్చినట్టయితే మన దేశం 0.02శాతం మాత్రమే ఖర్చు చేస్తుండడాన్ని ఎంపీ వద్దిరాజు ప్రస్తావించారు.మరింత బలమైన, ఆరోగ్యవంతమైన దేశ నిర్మాణాన్ని ఆకాంక్షిస్తున్నానని, ఇందుకు గాను బీమాను మరింత విస్తృతం చేస్తూ, మౌలిక సదుపాయాల కల్పనను వేగవంతం చేయాల్సిందిగా కోరుతున్నానన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ 10ఏళ్ల పాలనలో వైద్యారోగ్య, లైఫ్ సైన్సెస్,ఫార్మా రంగాలలో జరిగిన అభివృద్ధిని ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర సభలో వివరించారు. సైన్సెస్, ఫార్మాస్యూటికల్స్ ఉత్పత్తులు సింహభాగం హైదరాబాద్ నుంచి వస్తున్నాయని తెలిపారు. హైదరాబాద్ సమీపాన శామీర్ పేట వద్ద జినోమ్ వ్యాలీలో ఈ కంపెనీలు పెద్ద సంఖ్యలో నెలకొని ఉన్నాయని, కరోనా మహమ్మారిని తరిమికొట్టేందుకు మొట్టమొదటి వ్యాక్సిన్ "కోవాక్సిన్" ఇక్కడి భారత్ బయోటెక్ తయారు చేసిందని తెలిపారు.మన ప్రధాని నరేంద్రమోడీ కూడా ఈ సంస్థను దర్శించారని ఎంపీ వద్దిరాజు గుర్తు చేశారు. ఆ తర్వాతే పూణేకు చెందిన సిరమ్ సంస్థ కోవిషీల్డ్‌ను రూపొందించిందని, దేశంలోని 1/3 ఫార్మా ఉత్పత్తులు హైదరాబాద్ నుంచే వస్తున్నాయని, మన దేశం నుంచి విదేశాలకు ఎగుమతయ్యే ఉత్పత్తుల్లో 1/5 వాటా హైదరాబాద్ లో తయారైనవేనని ఎంపీ వద్దిరాజు వివరించారు. 2023-24 లో హైదరాబాద్ నుంచి 36,893 కోట్ల రూపాయల ఫార్మా ఉత్పత్తులను ఎగుమతి చేయడం జరిగిందన్నారు. లైఫ్ సైన్సెస్, ఫార్మాస్యూటికల్స్ రంగాలను మరింత అభివృద్ధి చేసేందుకు గాను కేసీఆర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారని ఎంపీ రవిచంద్ర చెప్పారు. ఇందులో భాగంగా శంషాబాద్ విమానాశ్రయానికి చేరువలో ముచ్చర్ల,దాని పరిసరాలలో "ఫార్మా సిటీ"ని నెలకొల్పేందుకు 33వేల ఎకరాలు సేకరించి ఈ రంగంలో విశేష అనుభవం కలిగిన రాజ్యసభ సభ్యులు డాక్టర్ పార్థసారథి సలహాల మేరకు అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారన్నారు.అయితే, ఇప్పటి కాంగ్రెస్ పాలకులు ఫోర్త్ సిటీ పేరుతో దాన్ని పక్కదారి పట్టిస్తున్నారని ఎంపీ రవిచంద్ర ఆవేదన వెలిబుచ్చారు. కేసీఆర్ 10 ఏండ్ల సుపరిపాలనలో తెలంగాణ మెడికల్ హబ్ గా మారిందని, అవసరమైన వారందరికి వైద్యారోగ్య సేవలను మరింత అందుబాటులోకి తెచ్చేందుకు 33 జిల్లాలలో మెడికల్, నర్సింగ్ కాలేజీలతో పాటు జనరల్ ఆస్పత్రులను నెలకొల్పారని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు. అలాగే, హైదరాబాద్ నలుమూలల, వరంగల్ నగరంలో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులను నిర్మించడం జరిగిందన్నారు. హైదరాబాద్‌లో ఉన్న సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ దేశవిదేశాలకు చెందిన రోగులకు కూడా విశేష సేవలందిస్తున్నాయని ఎంపీ వద్దిరాజు వివరించారు. పాకిస్థాన్, నేపాల్, శ్రీలంక, బంగ్లాదేశ్,అఫ్ఘానిస్థాన్, ఉగాండా, జింబాబ్వే, జాంబియా తదితర దేశాలకు చెందిన రోగులు కూడా ఇక్కడకు వచ్చి సేవలు పొందుతుండడాన్ని ఆయన ప్రస్తావించారు. ప్రాథమిక,ఉప ఆరోగ్య కేంద్రాలలో పెద్ద ఎత్తున మౌలిక సదుపాయాలు కల్పించారని, కిడ్నీ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న వారికి సేవలందించేందుకు జిల్లా కేంద్రాలతో పాటు పలు పట్టణాలలో "డయాలసిస్ కేంద్రాలను"ఏర్పాటు చేయడం జరిగిందని ఎంపీ రవిచంద్ర తెలిపారు.మాతాశిశు సంరక్షణకు అంగన్ వాడీల ద్వారా పోషకాహారాన్ని అందించడమే కాక, ప్రసూతి మహిళలను శిశువు,సహాయకులతో పాటు "అమ్మ ఒడి" వాహనాల ద్వారా క్షేమంగా వారి వారి ఇళ్లకు చేర్చడం జరిగిందని ఎంపీ వద్దిరాజు వివరించారు.

## బొగ్గు మంత్రిత్వ శాఖ సమావేశంలో పాల్గొన్న ఎంపీ వద్దిరాజు

**ఢిల్లీ బ్యూరో, కెరటం న్యూస్**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి అధ్యక్షతన ఢిల్లీలో బుధవారం సాయంత్రం జరిగిన సమావేశానికి హాజరయ్యారు.ఎంపీ రవిచంద్ర పెట్రోలియం,సహజ వాయువు పార్లమెంటరీ స్థాయి సంఘం, బొగ్గు మంత్రిత్వ శాఖ సంప్రదింపుల కమిటీ సభ్యులుగా ఉన్న విషయం తెలిసిందే. బొగ్గు వాడకంలో



ప్రత్యామ్నాయ మార్గాలు (ఆల్టర్నేట్ యూజ్ ఆఫ్ కోల్:కోల్ గాసిఫికేషన్ టూ వర్డ్స్ క్లీన్ యూజ్)అనే అంశంపై పార్లమెంటు ప్రాంగణంలోని కమిటీ హాలులో ఈ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర పర్యావరణానికి ఎటువంటి నష్టం వాటిల్లకుండా బొగ్గు వెలికితీత, రవాణా,వాడకం గురించి పలు సూచనలు చేశారు,సలహాలిచ్చారు.ఈ సమావేశంలో సంప్రదింపుల సంఘం సభ్యులు, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

# ఇది 40శాతం కమిషన్ల కాంగ్రెస్ బడ్జెట్

- ఆరు గారంటీలకు మంగళం...
- అరచేతిలో వైకుంఠం...
- రాష్ట్ర వార్షిక బడ్జెట్ పై బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తాతా మధు ఎద్దేవా

వనం నాగయ్య, కెరటం న్యూస్ ప్రతి

'కాంగ్రెస్ ప్రభుత్వం మంగళవారం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్ ముమ్మాటికీ ఇది 40శాతం కమిషన్ల కాంగ్రెస్ బడ్జెట్... ఆరు గెరెంటీలకు మంగళం పాడుతూ అరచేతిలో వైకుంఠంలో మారిందని... ఈ ప్రజా వ్యతిరేక బడ్జెట్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం'.. అని ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ ఎద్దేవా చేశారు. డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ఆర్థిక మంత్రి హోదాలో ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్లో తెలంగాణ ప్రజలకు దక్కేది గుండు సున్న అని ఎద్దేవా చేశారు. ప్రతి రంగానికి ప్రతి వర్గానికి వెన్నుపోటు పొడిచారని, 6గ్యారంటీల తోపాటు ఎన్నికల హామీలకు మంగళం పాడారని విమర్శించారు. అన్ని వర్గాలను మోసం చేసిన బడ్జెట్ ఇదేననీ, ఇది 40శాతం కమిషన్ల కాంగ్రెస్ బడ్జెట్ అని ఆరోపించారు. ప్రజల



కష్టాలు పైన ధ్యాస లేని బడ్జెట్ అనీ, ఆటో డ్రైవర్ నుంచి మొదలుకొని అన్నదాత దాకా అందరికీ మోసమేనని అన్నారు. ఇది ట్రిలియన్ డాలర్ల అప్పు దిశగా ఉన్న బడ్జెట్ అన్నారు. ఈ ప్రజా వ్యతిరేక బడ్జెట్ను తీవ్రంగావ్యతిరేకిస్తున్నామని ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ విమర్శించారు. ప్రభుత్వ అందమే సక్కగా లేదు అందాల పోటీలు పెట్టేందుకు సిద్ధమవుతుంది అని ఎద్దేవా చేశారు. ఈ ప్రభుత్వం ఆకాశం నుంచి పాతాళానికి బడ్జెట్ పోతుంది. పరిపాలనకు చేతకాని ప్రభుత్వం ఈ కాంగ్రెస్, ఈ బడ్జెట్లో 6 గ్యారంటీలు విషయం పై గోవిందా అన్నారు. మహిళలు, వృద్ధులకు ఇచ్చిన హామీల పైన బడ్జెట్లో ప్రస్తావించలేదు. తులం బంగారం దిక్కు లేదు, చేనేతకు మా హయంలో రూ.1200 కోట్ల రూపాయిలు కేటాయిస్తే. ఇవ్వాల చేనేత కార్మికులకు రూ. 300 కోట్లు కేటాయిస్తూ పరిమితం చేశారు. ఆటో కార్మికుల గురించి ప్రస్తావనే లేదు. యాదవ సోదరుల ప్రస్తావన బడ్జెట్లో లేదు. వైన్స్ షాపులో 25 శాతం రిజర్వేషన్ గౌడన్నలకు ఇస్తామనీ హామీ ఇచ్చారు. అది ప్రస్తావన లేదన్నారు. దళిత సోదరులను మోసం చేశారు. నిరుద్యోగులకు ఒక్క హామీ ఇవ్వలేదు. ఉద్యోగాలు ఇచ్చింది కెసిఆర్, కాగితాలు ఇచ్చింది ఈ సన్యాసి ప్రభుత్వం.నిరుద్యోగ భృతి గురించి ఒక్క మాట లేదు. విద్యా భరోసా గురించి ప్రస్తావన లేదు. గురుకుల పాఠశాలలో పిల్లల చనిపోతే పట్టించుకోలేదు. హైదరాబాద్ మహా నగరం పెండింగ్ నగరంగా మారిపోయింది. తెలంగాణ ఆర్థిక వ్యవస్థను పేక మేడలా కుప్ప కూల్చారు. ట్రిలియన్ డాలర్లో ఎన్ని సున్నాలు ఉంటాయో తెలియని దరిద్రపు ప్రభుత్వం కూడా ఇదేనని ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్ ధ్వజమెత్తారు.

## రాష్ట్ర బడ్జెట్ హామీలకు అనుగుణంగా లేదు : సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్



రూ.3,04 689 కోట్ల రూపాయల భారీ అంచనాలతో రాష్ట్ర ప్రభుత్వం తరపున మల్లు భట్టి విక్రమార్క ప్రవేశ పెట్టిన బడ్జెట్ అంకెలు, కేటాయింపులు ఘనంగానే కనిపించినా.... పాత బడ్జెట్ తరహా లోనే కొత్త మాటలతో వున్నది. అధికారంలోకి రావడానికి ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీ లకు అనుగుణంగా లేదు. అలానే వారి ఎన్నికల ప్రణాళిక లో ఇచ్చిన వాగ్దానాలను విస్మరించారు.ఆరు గ్యారంటీగ లలో రెండూ, మూడు తప్ప మిగిలిన వాటి ఊసు, ప్రస్తావనే తీసుకురాలేదు. నిరుద్యోగ ఖాళీల భర్తీకి సంబంధించిన విషయం లేదు. అలానే విద్యారంగాన్ని గత ఏడాది కంటే స్వల్పంగా పెంచి చేతులు దులుపుకున్నారు. 58 ఇంటిగ్రేటెడ్ పాఠశాలల స్థాపన, దానికి కేటాయింపుల గురించి ఘనంగా ప్రకటించారు. కులాల వారీగా కాదని ప్రకటించడం గమనార్హం. మంచిదే. అయితే సుమారు 11 వేల ప్రభుత్వ పాఠశాలలు వసతులు లేక , సౌకర్యాలు లేక సతమత మవుతున్న పరిస్థితి వున్నది. ప్రతీ హైస్కూలు ను రెసిడెన్షియల్ పాఠశాలగా తీర్చి దిద్దితే ఎక్కువ మంది విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే దుకు అవకాశం వుంటుంది. అది అందరికీ కామన్ విద్య అందుబాటులోకి వచ్చి విద్యారంగం అందరికీ సమాన అవకాశాలు ఇస్తుంది. అలానే విశ్వవిద్యాలయం లలో స్టాఫ్ లేక, వసతులు లేక , కొడిగట్టిపోతున్నాయి. ఉస్మానియా యూనివర్సిటీ కి 1000 కోట్లు, అలాగే ku, శాతవాహన, పాలమూరు, మహాత్మాగాంధీ, తెలంగాణ యూనివర్సిటీ లకు 500 కోట్ల రూపాయల కేటాయించాలి. అలానే ఖమ్మం జిల్లాలో pg సెంటర్ను యూనివర్సిటీ గా అభివృద్ధి చేయాలి. బడ్జెట్ లో ఆ ప్రస్తావన లేదు. ఇక వైద్య ఆరోగ్యశాఖ కు అవసరానికి అనుగుణంగా నిధులు కేటాయించ లేదు. వ్యవసాయ రంగంకు తగిన నిధులు కేటాయించ లేదు. రైతు బరోసా, రైతు రుణ మాఫీ కి ఆ నిధులు సరిపోవు. నీటి పారుదల కు అదే పరిస్థితి తలెత్తుతుంది. ఇక ఖమ్మం జిల్లా చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, సాగునీటి ప్రాజెక్టుల కు తగిన నిధులు కేటాయించ లేదు.మొత్తం మీద భట్టి గారి కాంగ్రెస్ రాష్ట్ర బడ్జెట్ మాటలు ఘనం.. కేటాయింపులు స్వల్పం లాగా... పాత తర హా బడ్జెట్ దారిలోనే వున్నది. రాష్ట్ర ప్రజల ఆశల మీద నీళ్లు చల్లినట్లు వున్నది.

# శాసనసభ సాక్షిగా పచ్చి అబద్ధాల బడ్జెట్

- బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు

హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్

నిండు శాసనసభ సాక్షిగా ప్రభుత్వం పచ్చి అబద్ధాలు చెప్పింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఒక మధ్యంతర, రెండు వార్షిక బడ్జెట్లను ప్రవేశపెట్టింది. ఇది అంకెల గారడీ తప్ప,ఈ బడ్జెట్ వల్ల ప్రజలకు కొత్తగా ఒరిగిందేమీ లేదు. రాష్ట్ర ప్రభుత్వం రానున్న ఆర్థిక సంవత్సరానికి గాను మూడు లక్షల కోట్ల నాలుగు వేల 965 కోట్ల (3,04,965)రూపాయల భారీ బడ్జెట్ ను ప్రతిపాదించింది. మహాత్మా జ్యోతిరావు పూలే పేరుతో 20వేల కోట్ల రూపాయల సబ్ ప్లాన్ కోసం బీసీలు గొంతెత్తి డిమాండ్ చేస్తే,అది పక్కన పెట్టి...11,405 కోట్లు మాత్రమే కేటాయించారు. నేతన్నల సంక్షేమం విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏ మాత్రం పట్టింపు లేదని తెలిపోయింది,ఈ బడ్జెట్లో కేవలం 371 కోట్లు మాత్రమే ప్రతిపాదించారు. కేసీఆర్



సుపరిపాలనలో దసరా, రంజాన్, క్రిస్మస్ పర్వదినాల సందర్భంగా అక్కాచెల్లెళ్లకు చీరలు,దుస్తులను అందజేసేవారు, ఇప్పుడా ప్రస్తావనే లేదు. దేవాదాయ శాఖకు కేవలం 190 కోట్లు మాత్రమే కేటాయించారు, దక్షిణ అయోధ్యగా పేరొందిన భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి ఆలయం అభివృద్ధిని ఈ ప్రభుత్వం పూర్తిగా విస్మరించింది. కేసీఆర్ 10ఏండ్లలో కొత్త జిల్లాలు, రెవిన్యూ డివిజన్లు, మండలాలు, లంబాడీ తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసి ప్రజలకు సుపరిపాలన అందించారు. కేసీఆర్ హయాంలో ఆకుపచ్చగా కళకళలాడిన తెలంగాణను కాంగ్రెస్ పాలకులు ఎండబెట్టి చోద్యం చూస్తున్నరు. బీఆర్ఎస్ పాలనలో మిషన్ భగీరథ ద్వారా ప్రజలందరికి శుద్ధి చేసిన తాగునీరు ఉచితంగా అందితే,మహిళామణులు నీళ్ల కోసం బిందెలు పట్టుకుని క్యూ కట్టే దుస్థితి తలెత్తింది ఈ ఇందిరమ్మ రాజ్యంలో నీళ్లు లేక పంట పొలాలు,హరితహారం మొక్కలు ఎండిపోయాయి. పదవీ విరమణ చేసిన ఉద్యోగులు పింఛన్లు చేతికి రాక,పారిశుద్ధ్య, మధ్యాహ్న భోజన కార్మికులు, అంగన్వాడీ, ఆశావర్కర్లు నెలల తరబడి జీతాలు అందక గోస పడ్తున్నరు. చాలీచాలని జీతాలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న జర్నలిస్టుల సంక్షేమానికి ఈ బడ్జెట్ లో రూపాయి కూడా కేటాయించలేదు. మొత్తంగా ఈ బడ్జెట్ అన్ని వర్గాల ప్రజల ఆశలు,ఆకాంక్షలపై నీళ్లు చల్లింది.

## కస్తూర్బా విద్యార్థులకు కాంగ్రెస్ నేత 'కిలారు' చేయూత



చింతకాని, కెరటం న్యూస్ ప్రతినిధి

లచ్చగూడెం లో ఉన్నటువంటి కస్తూర్బా పాఠశాలలో పదో తరగతి చదువుతున్నటువంటి విద్యార్థి విద్యార్థులకు జిల్లా కాంగ్రెస్ నాయకులు కిలారు మనోహర్ బాబు పాడ్స్, పెన్నులు మరియు పరీక్ష సంబంధించిన మెటీరియల్ బహుకరించడం జరిగింది... ఈ సందర్భంగా కిలారు మనోహర్ బాబు మాట్లాడుతూ విద్యార్థులు మంచి మార్కులతో పదవ తరగతి పాస్ అవ్వాలని మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకుని రావాలని ఆయన సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా స్పెషల్ ఆఫీసర్ కాంత కుమారి మరియు కోప్పుల గోవిందరావు పాల్గొన్నారు.

# పరీక్షా సామాగ్రి ని అందజేసిన పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్

చింతకాని, కెరటం న్యూస్ ప్రతినిధి

చింతకాని మండలపరిధిలోని నేరడ ఉన్నత పాఠశాల పదవతరగతి విద్యార్థులకు పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ పరీక్షా సామాగ్రిని అందజేసింది. బుధవారం నాడు నేరడ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రాయల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పరీక్షా సామాగ్రి అందజేసారు. ఖమ్మం జిల్లా విద్యారంగంలో పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ సేవలు మరువలేనివని, ప్రతిభావంతులైన నిరుపేద విద్యార్థుల ఉన్నత విద్యకు ట్రస్ట్



చేయూత అందిస్తున్నదని ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు తెలిపారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు చావాదుర్గాభవాని, టి. చంద్రశేఖర్, భాగ్య, కృష్ణారావు, రామ నరసింహారావు, నర్సింహారావు, లక్ష్మయ్య,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బడ్జెట్ ఉగాది పచ్చడిగా ఉంది

- గొప్పలకు పోకుండా ఉన్నంతలో బడ్జెట్ పెట్టారు
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

భారీ రుణ భారం, సంక్లిష్ట ఆర్థిక పరిస్థితుల మధ్య ఉపముఖ్యమంత్రి, ఆర్థిక శాఖామాత్యులు సాహసోపేతమైన బడ్జెట్ ప్రవేశపెట్టారు. బడ్జెట్ తీపి, చేదు కలగొలుపు ఉగాది పచ్చడిలాగా ఉన్నది. సంక్షేమం, అభివృద్ధి, హామీల అమలు పట్ల సమతుల్యత కోసం ప్రభుత్వం ప్రయత్నించి నట్లు కనిపించింది. గొప్పలకు పోయి బడ్జెట్‌ను పెంచకుండా, పన్నుల భారం మోపకుండా, ఉన్నంతలో బడ్జెట్ ప్రవేశపెట్టారు. తొలి పూర్తి స్థాయి బడ్జెట్ తరువాత అనుభవంతో వాస్తవి కంగా బడ్జెట్ ప్రవేశపెట్టారు. మొత్తం పథకాలకు లక్ష కోట్లు ఉండగా అందులో ఆరు వాగ్దానాలకు అమలుకు 56 వేల కోట్లు సహా, సంక్షేమ



పథకాలకు రూ.1.04 లక్షల కోట్లు కేటాయించ డాన్ని ఆహ్వానిస్తున్నాం. అయితే, వారసత్వంగా వచ్చిన అప్పులతో పాటు, తిరిగి చెల్లించేందుకు చేస్తున్న అప్పులు , బడ్జెటేతర రుణాలు కలిపి అప్పులు రూ.8లక్షల కోట్లకు చేరుకోవడం, జిఎస్‌డిపిలో రుణ నిష్పత్తి పరిమితి మించి 28.1 చేరడం కొంత ఆందోళనకరం. కేంద్ర ప్రభుత్వం జిఎస్‌టి ద్వారా ఆర్థిక వనరులను కేంద్రీకృతం చేసిన ప్రభావం రాష్ట్ర బడ్జెట్‌లపై పడుతున్నది. నిధుల సమీకరణకు భూముల విక్రయం, మద్యం ద్వారా సుమారు రూ.60 వేల కోట్లు సమీకరించాలని భావించడం సమంజసం కాదు. నీటిపారుదలకు రజా23,354 కోట్లు మాత్రమే కేటాయించారని ఆ నిధులు ఏమాత్రం సరిపోవు. కాళేశ్వరం ప్రాజెక్టు పునర్నిర్మాణం చేయాలంటే ఇంకా ఎక్కువ నిధులు అవసరం అవుతాయి. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్‌కి రూ.2900 కోట్లు మాత్రమే కేటాయించారని వాస్తవానికి రూ.11,600 పెట్టాలని, వైద్యరంగానికి 4.5శాతం మాత్రమే కేటాయింపులు చేశారు. , విద్యారంగానికి 7.5 శాతం మాత్రమే కేటాయించారు. ఇంకా పెంచాల్సి ఉంది. కనీస బడ్జెట్ విద్యా, వైద్యరంగాలకు ఇంకా 20 శాతం వరకు కేటాయింపులు చేయవచ్చు. జర్నలిస్టులకు పని భద్రత లేదని, ప్రతి వర్గానికి ఆర్థికంగా, ఉద్యోగ భద్రత ప్రభుత్వం కల్పించాలని అన్నారు. కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల భద్రత, వేతనాల పెంపుదల ప్రస్తావన లేదని అన్నారు. ఉన్నంతవరకు ఇది మంచి బడ్జెట్ అని, ఈ స్థితిలో ఇంతకంటే సాధ్యం కాదని సాంబశివరావు తెలిపారు.

## సునీతా విలియమ్స్‌కు హృదయపూర్వక శుభాకాంక్షలు: మాజీ ఎంపీ నామ





**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**

తొమ్మిది నెలల పాటు అంతరిక్షంలో చిక్కుకొని భూమిమీదకు చేరుకున్న భారత సంతతికి చెందిన వ్యోమగామి సునీతా విలియమ్స్ కు మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నో సవాళ్లను అధిగమిస్తూ అంతరిక్ష పరిశోధన రంగంలో విశేష సేవలు అందించిన సునీతా విలియమ్స్ ధైర్య సాహసాలు, అంతరిక్ష ప్రయోగాల్లో వారు చూపించిన నిబద్ధత ప్రశంసనీయమని పేర్కొన్నారు. అంతరిక్ష పరిశోధనలో మహిళా శక్తికి నిలువెత్తు నిదర్శనమని నామ నాగేశ్వరరావు అన్నారు. సునీతా విలియమ్స్ భవిష్యత్తు తరాలకు ప్రేరణగా నిలుస్తారని సైన్స్ మరియు స్పేస్ టెక్నాలజీ అభివృద్ధికి ఇది స్ఫూర్తిదాయకమని అభిప్రాయపడ్డారు. సునీతా విలియమ్స్ సాధించిన ఘనత ప్రపంచ వ్యాప్తంగా పరిశోధకులకు, వ్యోమగాములకు, యువతకు గొప్ప మార్గదర్శకంగా నిలుస్తుందని ఆయన ఆకాంక్షించారు.

## మోరంపూడి అప్పారావుకు మాజీ ఎంపీ నామ పరామర్శ



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ములకలపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మోరంపూడి అప్పారావు సోదరుడు రమేష్ (50) మంగళవారం సాయంత్రం మరణించారు. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు మోరంపూడి అప్పారావు ను ఫోన్ లో పరామర్శించి, వారి సోదరుడు మృతిపట్ల సంతాపం తెలిపారు. మోరంపూడి రమేష్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు నామ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

**మోరంపూడి అప్పారావుకు పలువురు పరామర్శ..**

మాజీ ఎంపీ నామ ఆదేశాలు మేరకు బిఆర్ఎస్ నాయకులు కనకమేడల సత్యనారాయణ, మోరంపూడి ప్రసాద్ లు బుధవారం సాయంత్రం సూరంపాలెం గ్రామం వెళ్లి మోరంపూడి అప్పారావు కుటుంబ సభ్యులను పరామర్శించి తమ సంతాపం తెలిపారు. వారి వెంట జగన్నాధపురం మాజీ సర్పంచ్ గద్దం భవాని- నతానిల్, సాయిన్ని సుబ్బారావు, సున్నా సత్యనారాయణ, నామ వ్యక్తిగత కార్యదర్శి జి నాగరాజు తదితరులు వున్నారు.

## పరీక్షా సామాగ్రిని అందజేసిన పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్






**తల్లాడ, కెరటం న్యూస్ ప్రతినిధి**

తల్లాడ మండలపరిధిలోని అన్నారుగూడెం ఉన్నత పాఠశాల పదవతరగతి విద్యార్థులకు పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ పరీక్షా సామాగ్రిని అందజేసింది. బుధవారం నాడు అన్నారుగూడెం ఉన్నత పాఠశాలలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు గిరిజారాణి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎన్. దామోదర్ ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై పరీక్షా సామాగ్రి అందజేసారు. ఖమ్మం జిల్లా విద్యారంగంలో పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ సేవలు మరువలేని వని, ప్రతిభావంతులైన నిరుపేద విద్యార్థుల ఉన్నత విద్యకు ట్రస్ట్ చేయూత అందిస్తుందని దామోదర ప్రసాద్ తెలిపారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు శారదాదేవి, మురళీకృష్ణ, స్వరాజ్యలక్ష్మి, రత్నకుమారి, రామకృష్ణ స్వామి, లాల్సయ్యద్, ఇమ్మాన్యుయల్ రాజు, రామారావు, గోపాలరావు, వింధ్యాధర, శ్రీదేవి, రాములు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రజా రంజక బడ్జెట్: డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ళ

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

తెలంగాణ శాసనసభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ప్రవేశపెట్టిన బడ్జెట్ పై జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షు లు హర్షం వ్యక్తం చేశారు.. కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్ తెలంగాణ ఆర్థిక వ్యవస్థ పునరుజ్జీవనానికి పునాదులు వేసిందని ఇది ప్రజా రంజక బడ్జెట్ అని వర్గాలను కలుపుతూ అభివృద్ధి ధ్యేయంగా ప్రవేశ పెట్టిన బడ్జెట్‌గా వర్ణించి ఆనందం వ్యక్తం చేసినారు. ఆర్థిక శాఖ మంత్రిగా భట్టి విక్రమార్క గారు రాజ్యాంగబద్ధంగా భావి భారత పౌరుల మనుగడను దృష్టిలో పెట్టుకొని వారి అభివృద్ధి ధ్యేయంగా ప్రజారంచకమైన బడ్జెట్ను ప్రవేశపెట్టి ఈనాడు తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తున్నందుకు వారికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలుపుతున్నాను. గత దశాబ్ద కాలం పాలించిన ప్రభుత్వం ఆర్థిక విధ్వంసాన్ని సృష్టించి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేస్తూ ఆర్థిక హింస కాండాన్ని సృష్టించినారు ఈనాడు



రాష్ట్రాన్ని ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టుకుంటూ ప్రజలకు సుపరిపాలన అందిస్తూ ప్రజల మండలాలు పొందుతు న్న రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రభుత్వాన్ని తీర్చిదిద్దుతున్న ఆర్థిక వ్యవస్థకు పునా దులు వేసిన గౌరవ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు గారికి జిల్లా కాంగ్రెస్ కమిటీ తరఫున, జిల్లా ప్రజల తరఫున వారికి నా ప్రత్యేకమైన కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు.

## వార్షిక బడ్జెట్‌ను స్వాగతిస్తున్నాం

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**



రూ.3,04965 కోట్ల రూపాయలతో ప్రవేశ పెట్టిన భారీ బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి నీటిపారుదల మరియు పశు వర్ధక శాఖలతో కలిపి దాదాపు 15 శాతం నిధులు కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూన్నానువ్యవసాయ ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం చర్యలు చేపడతామని ఇచ్చిన హామీ రైతాంగానికి మేలు చేస్తుంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 7 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే సీతారామ ఎత్తిపోతల పథకానికి 700 కోట్ల రూపాయలు కేటాయింపులతో పాటుగా భక్తరామదాసు ,తాలిపేరు , పెదవాగు, కిన్నెరసాని ప్రాజెక్టు లు మరియు వైరా రిజర్వాయర్ లకు ఆధునీకరణ, మరమ్మతులు, నిర్వహణ కోసం నిధులు కేటాయించిన ప్రభుత్వానికి జిల్లా రైతాంగం తరఫున కృతజ్ఞతలు. ప్రజల ఆరోగ్యం-పర్యావరణం మరియు నేల తల్లికి హాని కలిగిస్తున్న రసాయనక వ్యవసాయం నుండి సేంద్రియ, ప్రకృతి వ్యవసాయం వైపు రైతులను మళ్లించే లక్ష్యంతో ప్రభుత్వం దృష్టి సారించి బడ్జెట్ లో తగిన నిధులు కేటాయించి ఉంటే బాగుండేది. ఇక ముందైనా ప్రత్యేకం గా వ్యవసాయం పై బడ్జెట్ ప్రవేశపెట్టి రాష్ట్ర రైతాంగానికి ప్రభుత్వం మేలు చేయాలని కోరుతున్నాను.

# మల్లు స్వరాజ్యం జీవితం అందరికీ ఆదర్శనీయం

- మల్లు స్వరాజ్యం స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు
- మల్లు స్వరాజ్యం 3వ వర్ధంతి సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీర వనిత మల్లు స్వరాజ్యం జీవితం అందరికీ ఆదర్శనీయమని, ఆమె అందించిన పోరాట స్ఫూర్తిని, మానవత విలువలను భవిష్యత్ తరాలకు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. బుధవారం ఖమ్మం సుందరయ్య భవనంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ అధ్యక్షతన జరిగిన మల్లు స్వరాజ్యం 3వ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూల మాలలు వేసి నాయకులు నివాళులర్పించారు. అనంతరం నున్నా మాట్లాడుతూ ఆనాడు సాయుధ పోరాటంలో 16 ఏండ్లు కలిగిన మల్లు స్వరాజ్యం చేసిన ప్రమాణం, చేసిన బాసకు కట్టుబడి దశాబ్దాల పాటు ప్రజా రాజ్య స్థాపనకై పోరాటాలు చేసిన అలుపెరగని ధీశాలి. అన్నింటా మల్లు స్వరాజ్యం ఆదర్శమే అని అన్నారు. 600 ఎకరాలు కలిగిన భూస్వామ్య కుటుంబంలో పుట్టి ఆ భూస్వామ్య వ్యవస్థకే వ్యతిరేకంగా వెట్టి చాకిరీతో దోపిడీ, అణచివేత, అగ్రకుల ఆధిపత్యం, మహిళల పట్ల చిన్నచూపు ప్రధాన లక్షణాలు కలిగి వున్న వ్యవస్థపైన తిరుగుబాటు చేసి జీవిత పర్యంతం అలుపెరగని పోరాటం చేసిన వీర వనిత మల్లు స్వరాజ్యం అని అన్నారు. మల్లు స్వరాజ్యం జీవితం పోరాటాల మయమని, ఆమె ఏనాడూ వెనుతిరగలేదని, భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి నుండి విముక్తి కోసం సాగిన వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో తనదైన పాత్ర నిర్వహించిందని అన్నారు. ఆ పోరాటం ప్రపంచ విప్లవాల చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన పోరాటమని, దేశంలో భూ సమస్యను ఎజెండా మీదకు తెచ్చిన పోరాటమని, నీ బాంచెన్ దొర, నీ కాల్మొక్త దొర అన్న అర్థ బానిసతోని బందూకు పట్టించిందని, వెట్టి చాకిరీ రద్దు చేయాలని, దున్నేవాడికే భూమి కావాలనే ప్రధాన నినాదంతో సాగిన పోరాటంలో 4 వేల మంది యువ కిషోరాలు తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారని తెలిపారు. ఆ పోరాట ఫలితంగా 3 వేల గ్రామాల్లో గ్రామ స్వరాజ్యం స్థాపించి 10 లక్షల ఎకరాల భూమిని పంచారని చెప్పారు. దొరల గడీలను బద్దలు కొట్టి భూస్వాముల కోరలు తీసిన పోరాటంలో మల్లు స్వరాజ్యం ముఖ్యమైన భూమిక పోషించారని తెలిపారు. మల్లు స్వరాజ్యం జీవితమంతా త్యాగాలమయమని, జీవితాంతం నిరుపేదల అభ్యున్నతి కోసం పరితపించారని గుర్తు చేశారు. తన జీవితాన్ని అట్టడుగు వర్గాల కోసం ధారపోసిన గొప్ప వనిత అన్నారు. మహిళా హక్కులు, ప్రజల హక్కులు, పేదల భూముల కోసం చివరి వరకు పోరాడారని గుర్తు చేశారు. ఆమె పోరాటాల స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను నిర్మించడమే స్వరాజ్యం గారికి మనమిచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.విక్రమ్, మాదినేని రమేష్, యర్రా శ్రీనివాసరావు, జిల్లా కమిటి సభ్యులు ఎం.ఎ.జబ్బార్, వాసిరెడ్డి వరప్రసాద్, ఎస్.కె.వి.ఎ.మీరా, ఎస్.నవీన్‌రెడ్డి, ఖమ్మం 2 టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, వూరడి సుదర్శన్‌రెడ్డి, జిల్లా నాయకులు ఆర్. ప్రకాష్, నెల్లూరి వీరబాబు, జిల్లా ఉపేందర్, చింతల రమేష్, సాగర్, నామా లక్ష్మినారాయణ, నందిగామ కృష్ణ, మల్లిఖార్జున్‌రెడ్డి, గుమ్మడి బిక్షం తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో అధిక ఉష్ణోగ్రతలతో మామిడి సాగుకు సూచన



**ఖమ్మం కలెక్టరేట్, కెరటం న్యూస్**

ప్రస్తుతం రాష్ట్రంలో వేసవి ఉష్ణోగ్రతలు అధికంగా ఉన్నవి. ఇటువంటి తరుణంలో మామిడి రైతులు ఈ క్రింది యాజమాన్య పద్ధతులు పాటించాలని జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి యం.వి. మధుసూదన్ తెలిపారు. ప్రతి మొక్కకు 6 నుండి 8 డ్రిప్పర్లతో రోజుకు 3 గంటలు చొప్పున బిందు సేద్యం ద్వారా నీరు పెట్టాలి. ఉష్ణోగ్రతలు పెరుగుతున్న ందున, నేలలో తేమ సమతుల్యతను కాపాడుకోవడానికి ఉదయం గంటన్నర మరియు సాయంత్రం గంటన్నర నీరు పెట్టవచ్చు. డ్రిప్పర్లు చెట్టు కాండం నుండి 1.5 మీటర్ల దూరంలో ఉండాలి. డ్రిప్పర్ యొక్క స్థానాన్ని క్రమం తప్పకుండా తనిఖీ చేయాలి. పండ్ల పెరుగుదలను వేగవంతం చేయడానికి 10 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉన్న చెట్లకు 500 గ్రాముల యూరియా మరియు 500 గ్రాముల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ వేయండి. త్రిప్స్ (రసం పిల్చే చీడపీడలు) గమనించినట్లయితే లీటరు నీటికి ఫిప్రోనిల్ 2 మి.లీ. కలిపి పిచికారీ చేయాలి. వాతావరణ మార్పు ప్రభావాలను తగ్గించడానికి మామిడి తోటకు ప్రతిరోజూ క్రమం తప్పకుండా నీరు పెట్టడం కీలకం. సాధారణంగా మామిడి తోటల వ్యాపారులు తక్కువ నీరు పెడుతుంటారు లేదా రోజు విడిచి రోజు నీరు ఇవ్వడం వలన ఒత్తిడి మరియు పండ్లు రాలిపోవడం జరుగుతుంది.

## మల్లు స్వరాజ్యం స్ఫూర్తితో ఉద్యమాలు నిర్మిద్దాం : ఐద్వా పిలుపు



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఖమ్మం సుందరయ్య భవన్లో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం గారి మూడవ వర్ధంతి సంఘం జిల్లా అధ్యక్షురాలు మెరుగు రమణ ధ్యక్షతన జరిగింది. ఐలమ్మ ట్రస్ట్ రాష్ట్ర చైర్మన్ బుగ్గవీటి సరళా గారు మల్లు స్వరాజ్యం గారి ఫోటోకు దండ వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఐద్వా రాష్ట్ర కోశాధికారి మాచర్ల భారతి గారు మాట్లాడుతూ భూస్వామ్య కుటుంబంలో పుట్టిన మల్లు స్వరాజ్యం గారు వెట్టిచాకిరికి వ్యతిరేకంగా, బానిసత్వానికి వ్యతిరేకంగా, మహిళలు,పేదల విముక్తి కోసం తన జీవితాంతం పనిచేశారని ఆమె గుర్తు చేశారు. నైజాం నవాబుకు వ్యతిరేకంగా తుపాకులు పట్టించి, ఒడిశాల రాళ్లు విసిరి ,శత్రు శిబిరాలను గడగడలాడించిన వీరవనిత మల్లు స్వరాజ్యం అన్నారు. తల్లి చుక్కమ్మ ,అన్న భీమిరెడ్డి నరసింహారెడ్డి సాయంతో నాలుగవ తరగతి వరకే చదివినా ,మాట, పాటలతో, ప్రజలను చైతన్యపరిచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి బండి పద్మ, సంఘం జిల్లా నాయకురాలు ఎండి మెహ్రూనీసా బేగం, కే అమరావతి, భాగం అజిత, కుమారి, సునీత, ఎన్ పావని, డి నాగమణి ,మంగ, నాగరత్నమ్మ, భారతమ్మ, పి ప్రమీల, కోటీశ్వరి, భూలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# కవిత ముందస్తు ఆలోచన మేరకే బీసీ బిల్లులు: ఆర్జేసి కృష్ణ





**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ఎం.ఎల్.సి. కవిత ముందస్తు ఆలోచన మేరకే రాష్ట్ర ప్రభుత్వం రెండు బీసీ బిల్లుల ను ప్రవేశ పెట్టిందని బీసీ సంఘం సీనియర్ నాయకులు గుండాల కృష్ణ అన్నారు. ప్రభుత్వం శాసన సభ లో బీసీ బిల్లు ప్రవేశ పెట్టిన నేపథ్యంలో బుధవారం బీసీ సంఘం జిల్లా నాయకుల సమావేశం ఖమ్మం ఎస్.బి. ఐ.టి.కళాశాల లో జరిగింది. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ కవిత పోరాట ఫలితంగానే ప్రభుత్వం బీసీలకు రాజకీయ, విద్యా, ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్లు పెంచడానికి రెండు వేర్వేరు బిల్లు లను పెట్టిందని తెలిపారు.విద్యా, ఉపాది,రాజకీయ రంగాలకు కలిపి ఒకే బిల్లు ప్రవేశ పెడితే బీసీ లకు అన్యాయం జరుగుతుందని వేర్వేరు బిల్లు లను ప్రవేశ పెట్టాల్సిందేనని డిమాండ్ చేసింది కేవలం కవిత మాత్రమేనని గుర్తు చేశారు.బీసీ ల సంఖ్య తక్కువగా చూపినప్పటికీ బీసీ సంఘాల, కవిత ల ఒత్తిడి ఉద్యమం తోనే బీసీ రిజర్వేషన్లు ఒక కొలిక్కి వచ్చాయని తెలిపారు. దీనికి కవిత కు ధన్యవాదాలు తెలిపారు. సంపూర్ణంగా 42 శాతం రిజర్వేషన్లు అమలు అయ్యే వరకు బీసీ లు జాగ్రత్త గా ఉండాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వంబిల్లు ప్రవేశ పెట్టి చేతులు దులుపుకోకుండా కేంద్ర ప్రభుత్వం బిల్లు ను అమలు చేసేలా బాధ్యత వహించాలన్నారు. ఈ సమావేశంలో బీసీ సంఘం నాయకులు కూరాకుల నాగభూషణం, పగడాల నరేందర్, కోడి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.